# రాబోవు దాని ఛాయ

## Shadow of what Has Come

## ఉపోద్ఘాతము

"క్రీస్తునందు" దేవునితో మన సంబంధమును మరియు మన నూతన పరిసర మును తెలిపిన నూతన నిబంధననందలి లేఖనములను చదివి, అర్థము చేసికొని, వాటిని నమ్మి వాటియందు మన విశ్వాసముంచునట్లు క్రైస్తవులను ప్రోత్సహించుట ఈ పాఠము యొక్క గురియైయున్నది. ఈ పాఠము యొక్క శీర్షిక హెబ్రీ. 8:5లో కను గొనబడుతుంది. లేవీయ యాజకత్వపు పని, సాక్ష్యపు గుడారము, ఆ తరువాత మందిర మును గూర్చి ఎనిమిదవ పాఠములో తెలియజేసినవి, క్రీస్తు శరీరములో సభ్యులుగా క్రైస్తవులు ఇప్పుడు అనుభవిస్తున్న వాటి యొక్క ఛాయయైయున్నవి.

> *మేము వివరించుచున్న సంగతులలోని సారాంశమేదనగా, మనకు అట్టి ప్రధాన యాజకుడు ఒకడున్నాడు. ఆయన పరిశుద్ధాలయమునకు, అనగా మనుష్యుడు కాక ప్రభువే స్థాపించిన నిజమైన గుడారమునకు పరిచారకుడైయుండి, పరలోకమందు మహామహుని సింహాసనమునకు కుడిపార్శ్వమును ఆసీనుడాయెను* హెబ్రీ. 8:1, 2

## పాఠము

యేసుక్రీస్తు దేవుని రాజ్యమును ప్రకటించినాడు, అపొస్తలులకు తర్ఫీతు ఇచ్చి నాడు మరియు తన యాజకత్వమునందు క్రైస్తవుల కొరకు "ప్రాయశ్చిత్తార్థ బలి"గా సిలువపై తన రక్తమును చిందించినాడు (1 యోహాను 2:2). "అయితే దేవుడు తన క్రీస్తు శ్రమపడునని సమస్త ప్రవక్తల నోట ముందుగా ప్రచురపరచిన విషయములను ఈలాగు నెరవేర్చెను" అపొ. కార్య. 3:18. "మరణము ఆయనను బంధించియుండుట అసాధ్యము గనుక దేవుడు మరణ వేదనలు తొలగించి ఆయనను లేపెను' అపొ. కార్య. 2:24. "ఈ యేసును దేవుడు లేపెను; దీనికి మేమందరము సాక్షులము. కాగా ఆయన దేవుని కుడిపార్శ్వమునకు హెచ్చింపబడి, పరిశుద్ధాత్మను గూర్చిన వాగ్దానమును తండ్రివలన పొంది, మీరు చూచుచు వినుచున్న దీనిని కుమ్మరించియున్నాడు" అపొ. కార్య. 2:32, 33. క్రైస్తవుల రాజు మరియు ప్రధాన యాజకునిగా యేసుక్రీస్తు తన ప్రజల కొరకు దేవునికి సేవజేస్తున్నాడు (అపొ. కార్య. 2:33-36; 5:31; హెబ్రీ. 1:8, 13; 4:14-16).

"యేసు ఇట్లనెను-ఒకడు నీటి మూలముగాను ఆత్మమూలముగాను జన్మించితేనే గాని దేవుని రాజ్యములో ప్రవేశింపలేడని నీతో నిశ్చయముగా చెప్పుచున్నాను" యోహాను 3:5. యోహాను 19:34; 1 యోహాను 5:6-9 చూడండి. ఆయన రాజ్యములో పిల్లలుగా ఉండుటకు దేవుడు మనలను ఎందుకు సృజించెనో దేవుడు మనకు చెప్పుట క్రైస్తవులు మొదట వినవలెను (రోమా 8:28-30). ఇది "దేవుని జ్ఞానము....ఈ జ్ఞానము మరుగై యుండెను. జగుదుత్పత్తికి ముందుగానే దీనిని దేవుడు మన మహిమ నిమిత్తము నియమించెను" 1 కొరింథీ. 2:7. మనలను మారుమనస్సుకు నడిపించిన మన విశ్వాసమిది (అపొ. కార్య. 3:19). ఈ క్రమములో మనము మన మనస్సులు, హృదయ ములను దేవుని వైపునకు త్రిప్పుతాము; అనగా మనము మారు మనస్సులో యేసు రక్తమునందలి నూతన నిబంధనను అంగీకరించియున్నాము (మత్తయి 26:28; 2 కొరింథీ. 7:10; హెబ్రీ. 8:10-12). ఈ విశ్వాస వాక్యముల ద్వారా "యేసుప్రభువని" ఇప్పుడు మన హృదయములలో ఒప్పుకొనియున్నాము (రోమా 10:9). ఈ ఒప్పుకోలు బాప్తిస్మమునకు ముందు జరిగించు క్రతువు కాదు. మానవుల కొరకైన దేవుని చిత్తము నందలి మన విశ్వాసము, మారుమనస్సు మరియు ఒప్పుకోలు; తార్సువాడైన సౌలు విధేయత చూపుటకు అననీయ చెప్పిన బోధ "గనుక నీవు తడవుచేయుట ఎందుకు? లేచి ఆయన నామమును బట్టి ప్రార్థనచేసి బాప్తిస్మముపొంది నీ పాపములను కడిగివేసి కొనుము" అపొ. కార్య. 22:16 లాంటి బోధకు మనము విధేయత చూపక ముందు మన మనస్సులు, హృదయములలో జరుగు క్రమము.

అపొస్తలుడైన పౌలుగా మనమెరిగిన సౌలు, మనము "బాప్తిస్మము యొక్క నీటిలో" ఉన్నప్పుడు, మన అంతరంగ పురుషునికి ఏమి జరుగుతుందో రోమాలోని క్రైస్తవులకు వివరించినాడు (రోమా 6:4-11). పరిశుద్ధాత్మ ద్వారా నడిపింపబడిన వారిచేత బోధింప బడిన బోధకు మనము విధేయత చూపుచుండగా మన "ఆత్మలు" జీవింప జేయబడుచున్నవి (అపొ. కార్య. 2:38; 8:12). దేవుని మరియు యేసుక్రీస్తు రాజ్యము లోనికి క్రైస్తవులు ఎలా మార్చబడియున్నారో పైన చెప్పిన క్రమము తెలుపుతుంది (యోహాను 3:3; ఎఫెసీ. 5:5). విశ్వాసము మరియు మారుమనస్సు ద్వారా ప్రకటించిన "దేవుని పని"యైన "బాప్తిస్మపు అభ్యాసము"ను దేవుడు నియమించెను. దయచేసి కొలొస్స. 2:9-15ను జాగ్రత్తగా చదవండి. అభ్యాసములన్నీ, వేదాంతము, దైవిక నీతి మరియు ప్రత్యేకమైన అభ్యాసములన్ని దేవుని చేత నియమింపబడియున్నవి. మన సరియైన **వేదాంతము** (యేసుతో మరణించి, సమాధి చేయబడి తిరిగిలేచుట); **దైవిక నీతి** (క్రొత్త నిబంధననందలి మన విశ్వాసమును ఆధారము చేసికొని, మన మారు మనస్సునందు నిబంధనను అంగీకరించుట చేరియున్నవి); నీటిలో పాతిపెట్టబడు **బాప్తిస్మపు అభ్యాసము** నందలి మన విశ్వాసమునకు క్రైస్తవులు విధేయత చూపి యున్నారు. తిరిగి జన్మించుట యొక్క ఫలితము, అతడు లేక ఆమె "మరణములో నుండి జీవములోనికి దాటియున్నారు" యోహాను 5:24.

మనమింక నిబంధనను అతిక్రమించువారమై ఉండగా మనము చేసిన గత పాపముల నుండి మన క్రొత్త జన్మ యొక్క కృప ద్వారా క్రైస్తవులు రక్షింపబడియున్నారు. మనము మారుమనస్సు పొందియున్నాము, అనగా, దేవుని జీవనియమములకు మన మనస్సులు హృదయములు

తెరచుటకు, మన గత జీవితములలో దేవుని క్రొత్త నిబంధనను అంగీకరించక పోవుట నుండి తిరిగియున్నాము. "మన రక్షణలో ఎదుగు నిమిత్తము," క్రైస్తవులు కృప ద్వారా మన గత పాపముల నుండి రక్షింపబడియున్నారు. ఎఫెసీ. 2:8-10; 1 పేతురు 2:2; 2 పేతురు 1:5-11 చూడండి. అయినప్పటికి "మంచి చెడులు ఎరుగు" సామర్థ్యము, బాధ్యతతో, మనమింకా "ఆదామునందు" ఉన్నాము. విశ్వాసము ద్వారా నీతిమంతులుగా తీర్చబడు బోధ నిరంతరము పనిచేయుట మనకవ సరమైయున్నది (1 యోహాను 1:7). "మనమాయనయందు దేవుని నీతి అగునట్లు పాపమెరుగని ఆయనను మన కొసము **పాపముగా** చేసెను" 2 కొరింథీ. 5:21 అను వాస్తవముపై ఆధారపడి ఇది మరొక కృపయైయున్నది.

> *కాబట్టి విశ్వాసమూలమున మనము నీతిమంతులముగా తీర్చబడి, మన ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా దేవునితో సమాధానము కలిగి యుందుము మరియు ఆయన ద్వారా మనము విశ్వాసమువలన ఈ కృపయందు ప్రవేశముగలవారమై, అందులో నిలిచి యుండి, దేవుని మహిమను గూర్చిన నిరీక్షణను బట్టి అతిశయపడుచున్నాము.* *రోమా 5:1, 2*

అపొస్తలుడైన యోహాను తాను చూచుచుండగా. "పరలోకమందు ఒక తలుపు తెరువబడియుండు"టను గూర్చి అతడు తెలియజేసిన దర్శనములను దయచేసి గమనించండి. దయచేసి ప్రకటన నాలుగు, ఐదు అధ్యాయములను చదవండి. రెండవ దర్శనములోని ప్రేరేపణ యేసుక్రీస్తు ప్రత్యక్షత ద్వారా కలిగినది. "ఇదిగో దావీదుకు చిగురైన యూదాగోత్రపు సింహము.....జయము పొందెను" ప్రకటన 5:5. దావీదుకు చేసిన ప్రవచన నెరవేర్పుకొరకు (2 సమూయేలు 7:16) అపొ. కార్య. 2:29-36 చూడండి. "వారు వధింపబడిన గొఱ్ఱెపిల్ల, శక్తియు ఐశ్వర్యమును జ్ఞానమును బల మును ఘనతయు మహిమయు స్తోత్రమును పొందనర్హుడని గొప్ప స్వరముతో చెప్పు చుండిరి" ప్రకటన 5:12. "ఇశ్రాయేలునకు మారుమనస్సును పాపక్షమాపణను దయ చేయుటకై దేవుడాయనను అధిపతినిగాను రక్షకునిగాను తన దక్షిణహస్తబలముచేత హెచ్చించియున్నాడు. మేమును, దేవుడు తనకు విధేయులైనవారికి అనుగ్రహించిన పరిశుద్ధాత్మయు. ఈ సంగతులకు సాక్షులమై యున్నామని చెప్పిరి" అపొ. కార్య. 5: 31, 32 దేవుని సింహాసనము యొక్క ఈ దృశ్యము ప్రతి జాతినుండి వచ్చిన తన ప్రజలను కలిగి ఉన్నది. వారు "సింహాసనాసీనుడైయున్నావానికిని గొఱ్ఱెపిల్లకును స్తోత్ర మును ఘనతయు మహిమయు ప్రభావమును యుగయుగములు కలుగునుగాకని చెప్పిరి" ప్రకటన 5:13. "తాను ప్రేమించిన తన కుమారుని రాజ్యములోనికి" తీసుకొని రాబడిన ప్రజలు, మనరోజు వారి వాస్తము యొక్క భాగముగా ఐదవ అధ్యాయం లోని దృశ్యమును కలిగిఉన్నాము. ప్రకటన 1:4-6 చూడండి.

వరుస క్రమములో ఆయన వాక్యమును చదువుట ద్వారా దేవుని రాజ్యములోనికి మన "విశ్వాస ద్వారము" వెడల్పుగా తెరువబడుతుంది. దేవుని వాక్యములో, ఇతర బోధలను అర్థము చేసికొని వాటియందు మనము విశ్వాసముంచకముందు, మనము కొన్ని అంశములలో మన విశ్వాసమును నిర్మించుకొనవలసియున్నది. ఈ పుస్తకములోని పాఠములు, క్రైస్తవ బైబిలు అధ్యయనపు సూచన, వరుస ఆలోచన క్రమములో నిర్వ హించబడినవి. లోకములోని ప్రజలు "ఆదామునందు" ఉండగా దేవుని రాజ్యములో తమ్మును తాము చూచుకొనలేరు క్రైస్తవులమైన మనము "ఆదామునందు/క్రీస్తునందు" ఉండుటవలన, ఆయన రాజ్యములో మనలను మనము చూచు కొనగలము. మనము దేవుని సన్నిధానములోనికి ప్రవేశించగలము, ఎందుకంటె, మన విశ్వాస ద్వారాము ద్వారా యేసుక్రీస్తు యాజకత్వము వలన దేవుని సమీపింపగలము. అపొ. కార్య. 2 అధ్యాయములోని క్రియ, చరిత్ర యొక్క ముఖ్యమైన విషయము. నిత్యజీవితముతో దేవుని "వాగ్దాన సంతానపు" అభివృద్ధి కొరకు దేవుని కథలో మొట్ట మొదటిసారి దేవత్వములోని ముగ్గురు వ్యక్తులు ప్రత్యేకమైన పాత్రలను చురుకుగా ధరించియున్నారు (1 పేతురు 1:1, 2).

> *ప్రభువైన యేసుక్రీస్తు కృపయు దేవుని ప్రేమయు పరిశుద్ధాత్మ సహవాసమును మీ కందరికిని తోడైయుండును.* *2 కొరింథీ. 13:14*

ఈ చారిత్రక సంఘటనల యొక్క మలుపును తెలియజేయుటలో లోకము తప్పి పోయినప్పటికి, "వాగ్దాన సంతానము" నేటికి ఇంపుగా ఉన్నారు. "సూచక క్రియలు, మహత్కార్యములు -నానావిధములైన అద్భుతములు" అన్ని, యేసు తిరిగి పరలోక మునకు వెళ్ళిన తరువాత, దేవుడు తన ప్రవక్తల ద్వారా ముందుగా చెప్పినట్లు, మొదటి పెంతెకొస్తు దినమున సంభవించినవి. ఈ పెంతెకొస్తు యుగములో, యేసుక్రీస్తు యాజకత్వము మరియు రాజరికము ద్వారా దేవుని నూతన నిబంధన ఇవ్వబడినది. భూమిపై మానవులకు ఇవి అంత్యదినములు (1 కొరింథీ. 15:24). ఈ యుగపు ఆరంభం, దేవుని కుమారుడైన యేసు తన తండ్రి కుడిపార్శ్వమునకు తిరిగి వెళ్ళిన తరువాత మొదటి పెంతెకొస్తునాడు ప్రారంభమయినది. అపొ. కార్య. 2:1-4; 11:15; హెబ్రీ. 1:8; 5:5, 6 చూడండి.

యేసుక్రీస్తు యాజకత్వము యొక్క ఆత్మీయ పని, భౌతిక లేవీయ యాజకత్వము ద్వారా ముందుగా సూచించబడినది. అపొస్తలుల కార్యములు ఒకటి నుండి తొమ్మిది అధ్యాయములలో యేసుక్రీస్తు ద్వారా దేవుని గొప్ప సువార్తీకరణ ఉద్యమువలన, భౌతిక ఇశ్రాయేలులో శేషించినవారు, దేవుని రాజ్యమును అందలి జీవమును స్వతంత్రిం చుకొనుటకు రక్షింపబడియున్నారు (మత్తయి 19:29; 25:34; రోమా 9:7-10). దేవుని రాజ్యమును నోటిమాటగా ప్రకటించి బోధించుటకు, అపొస్తులులకు ఇతర క్రైస్తవులకు సహాయపడుటకు యేసు పరిశుద్ధాత్మను పంపించినాడు (యోహాను 15:26; అపొ. కార్య. 8:12; 20:25). అదే సమ యములలో కొందరు వ్యక్తులు పరిశు ద్ధాత్మ ద్వారా నడిపింపబడినవారై దేవుని సందేశములను సాహిత్యరూపములో వ్రాసిరి (1 కొరింథీ. 2:10-13; 2 తిమోతి 3:16, 17; 2 పేతురు 1:21).

మొదటి శతాబ్దపు బైబిలు కథల సందేశము ఈ పత్రికలలో "నిజజీవిత సంఘట నల"లో పొందుపరచబడినది; కాబట్టి, యేసుక్రీస్తు చేత, పరిశుద్ధాత్మ ద్వారా దేవుడు మనతో మాటాలాడుట సరిగా వినుటకు, క్రీస్తు శిష్యులు చారిత్రక విశ్లేషణ చేయవలసిన అవసరమున్నది. బైబిలును నిర్లక్ష్యము చేయుట, అనేకమంది క్రైస్తవులను ఆత్మీయ మరుగుజ్జుతనములోనికి నడిపించినది. ఎందుకంటె, లేఖనముల అర్థము ఏమైయు న్నదో వారు నేర్చుకొనకమునుపు బోధకులు, ఉపదేశకులు తరచు వాటి అర్థమును ప్రకటించుటకు ప్రయత్నిస్తున్నారు. దేవుని వాక్యము వినుట ద్వారా అతని లేక ఆమె వ్యక్తిగత విశ్వాసమును అభివృద్ధి పరచుకొనుట ప్రతి క్రైస్తవుని బాధ్యతయైయున్నది (రోమా 10:17).

క్రీస్తు శరీరములో పనిచేయుచున్న క్రైస్తవుల పరిసరము, వాస్తవముగా "వాస్తమై యున్నది" (హెబ్రీ 9:23-28). సమస్తము క్రొత్తదైన "క్రీస్తునందలి" రాజ్యము; క్రైస్తవు లను పరిశుద్ధపరచుట కొరకు, ఏదెనుతోటలాంటి ఆత్మీయ మానసిక పరిసరమును తిరిగి సృష్టించుటకు, పరలోక మరియు భూ సంబంధమైన శక్తులన్ని కలసి ఉన్నతోట (1 థెస్స. 2:14; 5:4-8; 2 థెస్స. 2:13, 14).

- "మనము **స్వతంత్రురాలి** కుమారులమేగాని దాసి కుమారులము కాము" గలతీ. 4:31.
- "క్రీస్తు యేసునందు మనలను ఆయనతో కూడ లేపి, **పరలోకమందు** ఆయ నతో కూడ కూర్చుండబెట్టెను" ఎఫెసీ. 2:7
- **"మన పౌరస్థితి పరలోకమందున్నది"** ఫిలిప్పీ. 3:20
- "ఏలయనగా మీరు మృతిపొందితిరి, మీ జీవము **క్రీస్తుతో కూడ** దేవుని యందు **దాచబడియున్నది**" కొలొస్స. 3:3
- "మీరందరు **వెలుగు సంబంధులును** పగటి సంబంధులునైయున్నారు" 1 థెస్స. 5:5
- "**పరలోకమందున్న వాటిని** పోలిన వస్తువులు ఇట్టి బలులవలన శుద్ధిచేయ బడవలసి యుండెను గాని పరలోక సంబంధమైనవి వీటికంటె శ్రేష్ఠమైన బలులవలన శుద్ధిచేయ బడవలసియుండెను. అందువలన నిజమైన పరిశుద్ధ స్థలమును పోలి హస్తకృతమైన పరిశుద్ధస్థలములలో క్రీస్తు ప్రవేశింపలేదు గాని, **ఇప్పుడు** మనకొరకు **దేవుని సముఖమందు కనబడుటకు** పరలోకమందే ప్రవేశించెను." హెబ్రీ. 9:23, 24.

"క్రీస్తునందు" మానసిక/ఆత్మీయ పరిస్థితి, నిబంధన మీరకముందు ఏదెనుతోట స్థితికి సమానముగా ఉన్నది. "క్రీస్తునందలి" మరియు ఏదెనుతోట యొక్క పరిసరము మూడు మూలకముల ద్వారా అభివృద్ధిచెందినది-వాటిలో రెండు వ్యతిరేకమైనవి, ఒకటి అనుకూలమైనది. ఆదాము హవ్వలు దోషారోపణను అనుభూతి చెందలేదు, లేక వారికి మరణభయము లేదు మరియు వారు దేవుని సహవాసమును ఆనందించిరి. దేవుని కృపను బట్టి మరియు పరిశుద్ధాత్మ ప్రత్యక్షతను బట్టి "క్రీస్తునందు" అదే పరిస్థితిని క్రైస్తవులు ఆనందిస్తారు. "తిరిగి జన్మించుట" మరియు "విశ్వాసము ద్వారా నీతిమంతులుగా తీర్చబడుట" అను బోధలను బట్టి క్రైస్తవుల మనస్సాక్షులు దోషారోపణ నుండి స్వతంత్రమైనవి. యోహాను 1:12, 13; రోమా 3:21-26 చూడండి.

"పరలోక సంబంధమగు వస్తువుల చాయా రూపకమైనవి"గా హెబ్రీ 8:5 మోషే నిర్మించిన గుడారములోని పరిశుద్ధస్థలము ఎలా పనిచేసినదో పూర్తిగా అభినందించుట కొరకు, ఈ పాఠములో పైన చెప్పిన భాగమునందు క్రైస్తవుల విశ్వాసము అవసరమై యున్నది. మన "విశ్వాసమనునది నిరీక్షింపబడువాటియొక్క నిజస్వరూపమును, అదృశ్యమైనవి యున్నవనుటకు రుజువునై యున్నది" హెబ్రీ. 11:1. నిజస్వరూపము అను మాట hupostasis అను గ్రీకుమాట నుండి తర్జుమా చేయబడినది. ఇదేమాట హెబ్రీ 1:3లో "మూర్తిమంతము"గా తర్జుమాచేయబడినది. ఈ సందర్భములో hupostasis యొక్క అర్థము, మన తండ్రియైన దేవుని నిజస్వరూపమునకు యేసుక్రీస్తు "దైవ స్వభావము" ఎలా అయినాడో వివరిస్తుంది. హెబ్రీ. 1:3లో hupostasis ఉపయోగమును అర్థము చేసికొనుట ద్వారా, అదే సందర్భములో హెబ్రీ. 11:1లోని అదే మాట యొక్క అర్థమును మనము మరెక్కువ అభినందించవచ్చును. రుజువు అను మాట elegchos అను మాటనుండి తర్జుమా చేయబడినది. ఇది రుజువును తెలుపుతుంది.

పరీక్షింపబడిన విశ్వాసముతో ఉన్న క్రైస్తవునకు దీని భావమేమి: అతడు, ఆమె ఏమి అర్థము చేసికొని, మనస్సునందు నమ్మి మరియు దేవుని వాక్యమును గూర్చి హృదయములో విశ్వాసము కలిగియున్నారో అదివారి ప్రస్తుత జీవితములో వాస్తవ మవుతుంది. జీవాత్మలు ఊహాశక్తి కలిగియుండుటవలన ఇది జరుగవచ్చును. మన బైబిలు అధ్యయమునకు సంబంధించిన మన ఊహను ఉపయోగిస్తాము. ఉదాహ రణకు, రోమా 8:28-30లో మనము ఏమి చదవుతామో దానిపై మన ధ్యానములో, మనము దేవుని రాజ్యములో కుమారులమై యున్నామని ఊహిస్తాము. మనము ఊహించే దానికి మన విశ్వాసము నిజస్వరూపము నిస్తుంది. ఈ విధానములో, మనము "దేవుని శక్తి"తో బలపరచబడియున్నాము (1 కొరింథీ. 2:4, 5; 4:20). క్రీస్తు మరియు దేవుని రాజ్యము, భూమిమీద ఉండగా పౌరులుగా మన "ఆత్మల"తో "దైవ స్వభావము" కలిగియున్నది (ఫిలిప్పీ. 3:20). పాపమును జయించుటకు మరియు ఇతరులకు సేవచేయుటకు మనము పొందిన బహుమానములను మనముపయో గిస్తుండగా ప్రతిరోజు దేవుడు మన కొరకు ఏమి చేస్తున్నాడో దానిని ఆనందించుటకు, మనకు ఈ దృశ్యము మరియు శక్తి అవసరమైయున్నది (1 పేతురు 4:7-10). "శ్రేష్ఠమైన ప్రతి యీవియు సంపూర్ణమైన ప్రతి వరమును, పరసంబంధమైనదై, జ్యోతిర్మయుడగు తండ్రియొద్ద నుండి వచ్చును" యాకోబు 1:17. "మనకు ఒక్కడే ప్రభువు; ఆయన యేసుక్రీస్తు; ఆయన ద్వారా సమస్తము కలిగెను; మనము ఆయన ద్వారా కలిగిన వారము" 1 కొరింథీ. 8:6. వేదాంతములు, నైతికతలు మరియు మనము నేర్చుకొనిన

అభ్యాసములనందలి మన విశ్వాసము, నమ్మి విశ్వాసముంచుట, యేసు జయించినట్లే సాతానును జయించుటకు మనకు కవచమును సమకూరుస్తుంది (లూకా 4:1-13; 1 పేతురు 5:8). "తుదకు ప్రభువు యొక్క మహాశక్తిని బట్టి ఆయనయందు బలవంతులై యుండుడి."

*తుదకు ప్రభువు యొక్క మహాశక్తిని బట్టి ఆయనయందు బలవంతులైయుండుడి. మీరు అపవాది తంత్రములను ఎదిరించుటకు శక్తిమంతులగునట్లు దేవుడిచ్చు సర్వాంగ కవచమును ధరించుకొనుడి. ఏలయనగా మనము పోరాడునది శరీరులతో కాదు, గాని ప్రధానులతోను, అధికారులతోను, ప్రస్తుత అంధకారసంబంధమగు లోకనాధులతోను, ఆకాశమండలమందున్న దురాత్మల సమూహములతోను పోరాడు చున్నాము. అందుచేత మీరు అపద్దినమందు వారిని ఎదురించుటకు సమస్తము నెరవేర్చినవారై నిలువ బడుటకును శక్తిమంతులగునట్లు, దేవుడిచ్చు సర్వాంగ కవ చమును ధరించుకొనుడి. ఏలాగనగా మీ నడుమునకు సత్యమను దట్టి కట్టుకొని నీతియను మైమరువు తొడుగుకొని పాదములకు సమాధాన సువార్తవలననైన సిద్ధ మనస్సను జోడును తొడుగుకొని నిలువబడుడి. ఇవన్నియు గాక విశ్వాసమను డాలు పట్టుకొనుడి; దానితో మీరు దుష్టుని అగ్నిబాణములన్నిటిని ఆర్పుటకు శక్తిమంతులవు దురు. మరియు రక్షణయను శిరస్త్రాణమును, దేవుని వాక్యమను ఆత్మఖడ్గమును ధరించుకొనుడి. ఆత్మవలన ప్రతి సమయమునందును ప్రతి విధమైన ప్రార్థనను విజ్ఞాపనను చేయుచు, ఆ విషయమై సమస్త పరిశుద్ధుల నిమిత్తమును పూర్ణమైన పట్టుదలతో విజ్ఞాపన చేయుచు మెలుకవగా ఉండుడి ఎఫెసీ. 6:11:18*

యేసుక్రీస్తు మన ప్రధాన యాజకుడు మరియు రాజుగా ఆయన నిజ స్వరూ పమును, రుజువును ఆనందించుట ద్వారా, దేవుని రాజ్యములోనికి మన "విశ్వాస ద్వారమును" వెడల్పుగా తెరచుటకు సహాయపడుట ఈ పాఠము యొక్క గురి. మన యాజకుడైన యేసుక్రీస్తు, మన పరలోక తండ్రియొక్క సన్నిధిలో మన "ఉత్తరవాది" మరియు ప్రాయశ్చిత్తార్థబలిగా నిరంతరము మనకు సేవచేయుచున్నాడు (1 యోహాను 2:1, 2; హెబ్రీ. 2:16-18; 4:14-16; 5:7-10; 7:25). యేసుక్రీస్తు యాజకత్వ మును గూర్చి ఇశ్రాయేలీయులకు ఉన్నట్లుగా అన్యులకు ముందుగా కనిపించు దృశ్యము లేదు; అయినప్పటికి, చివరిగా, "జీవార్థమైన మారుమనస్సు" వారికి అను గ్రహింపబడినది. క్రింది దృశ్యములో యెరూషలేములో "సున్నతి పొందిన విశ్వాసుల" ముందు, కొర్నేలీ ఇంటివారితో తన కూటమిని గూర్చి పేతురు తను తెలుపు దానిని సంక్షేపించినాడు (అపొ. కార్య. 11:2, 3).

*కాబట్టి ప్రభువైన యేసుక్రీస్తునందు విశ్వాసముంచిన మనకు అనుగ్రహించినట్టు దేవుడు వారికి కూడ సమాన వరమును అనుగ్రహించి యుండగా, దేవుని అడ్డగించుటకు నేను ఏపాటివాడనని చెప్పెను. వారు ఈ మాటలు విని మరేమి అడ్డము చెప్పక- అట్లయితే **అన్యజనులకును దేవుడు జీవార్థమైన మారుమనస్సు** దయచేసియున్నాడని చెప్పుకొనుచు దేవుని మహిమ పరచిరి.అపొ. కార్య. 11:17, 18*

ఈ వరుస పాఠములు, వరుస అంశముల అధ్యయనముగా నిర్వహించబడినవి. నీతిగల యోగ్యమైన జీవితమునిచ్చు విశ్వాసము కలిగియుండునట్లు, మన బైబిలు పఠనము నందు క్రైస్తవులను బలపరచుటలో సహాయపడుట గురియైయున్నది (రోమా 6:13, 16, 22). "భయముతోను వణకుతోను (మీ) సొంత రక్షణను కొనసాగించు" ఫిలిప్పీ. 2:12 కొనుటకు మనము కృప ద్వారా రక్షింపబడియున్నాము. **"దేవుని పరలోక రాజ్యములోనికి విశ్వాసము ద్వారా తెరవబడిన ద్వారమును** మనము కాపాడుకొనలేక పోయినట్లయితే ఆయన రాజ్యములో దేవుని పిల్లలుగా జీవించు జీవితమును గూర్చి దేవుని వాక్యపు ఆత్మీయ వైఖిరి అర్థము చేసికొనబడనేరదు. "అన్యులు విశ్వసించుటకు ఆయన ద్వారము తెరచియున్నాడు" అపొ. కార్య. 14:27. అయితే, క్రైస్తవులందరు "నీతిమంతులుగా తీర్చబడిన పాపులు" అవుటవలన, ఇప్పుడు యేసు మన ప్రధాన యాజకుడుగా సేవచేస్తున్న "నిజమైన గుడారము"లోనికి తెరువబడిన ద్వారమును మనము నిలుపుకొనవలెను.

*సహోదరులారా, యేసు మనకొరకు ప్రతిష్ఠించిన మార్గమున, అనగా నూతనమైనదియు, జీవముగలదియు, ఆయన శరీరము అను తెర ద్వారా యేర్పరచబడినదియునైన మార్గమున, ఆయన రక్తము వలన పరిశుద్ధస్థలమునందు ప్రవేశించుటకు మనకు ధైర్యము కలిగియున్నది గనుకను, దేవుని ఇంటిపైన మనకు గొప్ప యాజకుడున్నాడు గనుకను, మనస్సాక్షి కల్మషము తొలగునట్లు ప్రోక్షింపబడిన హృదయములు గలవారమును, నిర్మలమైన ఉదకముతో స్నానము చేసిన శరీరములు గలవారమునై యుండి, విశ్వాస విషయములో సంపూర్ణ నిశ్చయత కలిగి, యదార్థమైన హృదయముతో మనము దేవుని సన్నిధానమునకు చేరుదము. వాగ్దానము చేసినవాడు నమ్మదగినవాడు గనుక మన నిరీక్షణ విషయమై మన మొప్పుకొనినది నిశ్చలముగా పట్టుకొందము. హెబ్రీ. 10:19-23*

క్రైస్తవులు మరియు యేసుక్రీస్తు దేవుని రాజ్యమునందు సాధారణ ఆసక్తి కలిగి యున్నారు. ఆయన రాజ్యములో పిల్లలను కలిగియుండుటకు మానవ జాతిని సృజిం చుట కొరకు దేవుని చిత్తమును గూర్చి యేసు సంబంధము కలిగియున్నాడు. భూమి మీద దేవుని చిత్తమును గూర్చి మనము సంబంధము కలిగియుంటాము ఎందుకంటె ఇక్కడే మనము దేవుని రాజ్యమును కనుగొంటాము (మత్తయి 6:10). మనము ఆయన చిత్తము నెరవేర్చినట్లయితే, ఆయన రాజ్యము మనలోనే ఉంటుంది (లూకా 17:20, 21). దేవుని కుటుంబములోనికి పిల్లలను తీసికొనివచ్చుటకు దేవుడు యేసుక్రీస్తుకు యాజకత్వమును మరియు రాజరికమును ఇచ్చియున్నాడు (హెబ్రీ. 2:8-16). ఆయన చేయుటకు నియమింపబడిన "నశించిన దానిని వెదకి రక్షించు" లూకా 19:10 పనిని చేయుటకు యేసుకు అధికారమివ్వబడినది. మానవుల పాపపరిహారార్థబలి అవుటకు యేసుక్రీస్తు సిలువపై మరణించుట కంటె ఇదింకా ఎంతో ఎక్కువ అవసరమైయున్నది. లోకములో సాతానుడు చురుకుగా ఉన్నాడు. రాజులు, అధ్యక్షులు లేక ప్రధాన మంత్రులు సాతానును ఆపలేరు; అయితే యేసు, మన జీవితములకు వెలుగుగా ఆయనయందు విశ్వాసము కలిగియున్న వారి కొరకు సాతాను యొక్క మరణాధి కారమును తీసివేసినాడు.

క్రీస్తు ప్రత్యక్షమైనప్పుడు దేవుని రాజ్యము ప్రారంభము కాలేదని క్రైస్తవులు అర్థము చేసికొనినారు. రాజ్యము ఆత్మీయమైనది మరియు నిత్యమైనది; దేవుడు ఆత్మ స్వరూపి మరియు నిత్య ఆత్మీయ రాజు (1 తిమోతి 5:13-16). మనము దేవుని, ఆయన రాజ్య మును వేరుచేయలేము. రాజాధిరాజైన ఆయన తండ్రి యొక్క అధికారము క్రింద, యేసుక్రీస్తు నేడు దేవుని ప్రజలకు రాజుగా సేవచేస్తున్నాడు. మానవులను సంధించుటకు దేవుడు సాతానును అనుమతించినాడు (ఆది. 3:1; మత్తయి 4:1-11). దేవుడు ఆదాము హవ్వలను సృజించిన విధముగానే వారుండవలెనని కోరుకొనలేదు; వారు తాము "ఎన్నుకొను హక్కును" అభ్యసించిన తరువాత ఆయన నిబంధనకు విధేయత చూపటమో చూపకపోవటమో చేయవలెనని ఆయన కోరుకొనినాడు. తలిదండ్రులు ఎరిగినట్లుగా-లేక మనము నేర్చుకొనునట్లుగా, "ఎన్నుకొను అవకాశము ఇచ్చుట" మాత్రమే పిల్లలు సరిగా పనిచేయు పద్ధతి.

దేవుని "ఉద్దేశము మరియు కృపను" గూర్చిన ఆయన చారిత్రక కథ ఆది కాండము 1:1లో ప్రారంభమవుతుంది (2 తిమోతి 1:9). దేవుని కథలో సాతానుడు ప్రత్యర్థి. సాతానుడు యేసుక్రీస్తు బయలుపరచబడువరకు లోకరాజ్యములోని పరిపక్వత చెందిన ప్రజల హృదయములు, మనస్సులలో పరిపాలించుట, కొనసాగిస్తాడు (ప్రకటన 12:9; 19:6-21). సాతానుడు ప్రజల హృదయములు, మనస్సులలో వారి పాపముల ద్వారా మాత్రమే పరిపాలించుటకు శక్తికలిగియున్నాడు. లోకములో పరిపక్వత చెందిన ప్రజలందరిలో, పాపము ఆత్మసంబంధమైన మరణమును కలిగిస్తుంది మరియు క్రైస్తవునికి కూడ ఆత్మమరణమును కలిగించగలదు (యాకోబు 1:13-15).

దేవుని కథలో **వృత్తాంతము** ప్రజలందరు ఆయన కుమారులుగా ఉండాలని (హెబ్రీ. 2:10). ప్రపంచమును సృష్టింపక ముందే, ఆయన ఉద్దేశము, కృప ఆయన మనస్సులలో ఉన్నది (రోమా 8:28-30; 1 పేతురు 1:18-21). తన మనస్సులో ఉన్న దానిని జరిగించునట్లు, దేవుడు తన చిత్తమును నియంత్రించగల సమర్థుడు. యేసు క్రీస్తు బయలుపరచబడినప్పుడు, **వృత్తాంత ముగింపు తీర్మానము** సంభవిస్తుంది (2 థెస్స. 1:3-10). విశ్వాసముగల ప్రతి క్రైస్తవునికి, బహుమానమో లేక శిక్షో తీర్పు దినమున తెలియజేయబడుతుంది. ప్రకటన 20:11-15; 21:7, 8 చూడండి.

ఆయన రాజ్యములో కుమారులుగా క్రైస్తవుల నిత్యజీవ స్వాస్థ్యమును గూర్చి యేసుక్రీస్తు యొక్క గొప్ప ప్రవచనములన్ని, దేవుని ప్రేమించుట నేర్చుకొను వారి కొరకు మాత్రమే ఉన్నవి (1 కొరింథీ. 2:9; రోమా 8:28). క్రైస్తవులు ప్రస్తుతము దేవుని నిబంధనలయందు విశ్వాసము కలిగియున్నారు మరియు యేసుక్రీస్తు ప్రత్యక్షమై నప్పుడు మన స్వాస్థ్యము పొందుదుమను నిరీక్షణ కలిగిఉన్నారు (1 పేతురు 1:7). మనపట్ల ఆయనకున్న ప్రేమయందలి విశ్వాసమును బట్టి క్రైస్తవులు దేవుని ప్రేమిస్తారు (2 కొరింథీ. 1:3-6). విశ్వాసము, నిరీక్షణ అనునవి ఈ లోకములో మాత్రమే గుర్తింపు కలిగిన మాటలు, ప్రేమ శాశ్వతమైనది (1 కొరింథీ. 13:13; 1 యోహాను 4:12). క్రైస్తవుల నిరీక్షణ దేవుని వాగ్దానములపై ఆధారపడి ఉన్నది. "మన యెడల దేవునికి ఉన్న ప్రేమను మనమెరిగిన వారమై దాని నమ్ముకొనియున్నాము; దేవుడు ప్రేమా స్వరూపియైయున్నాడు; ప్రేమయందు నిలిచి యుండువాడు దేవునియందు నిలిచి యున్నాడు, దేవుడు వానియందు నిలిచియున్నాడు. తీర్పుదినమందు మనకు ధైర్యము కలుగునట్లు దీనివలన ప్రేమ మనలో పరిపూర్ణము చేయబడియున్నది; ఏలయనగా ఆయన ఎట్టివాడైయున్నాడో మనము కూడ ఈ లోకములో అట్టివారమైయున్నాము" 1 యోహాను 4:16, 17. ఆయన "కొండమీద ప్రసంగము" ముగింపులో ఆయన ఉపమానములలో యేసు బోధించినది ఇదే (మత్తయి 7:24-27). దేవుడు మనలను ప్రేమించుచున్నట్లు ప్రేమించుట నేర్చుకొనుట మరియు దృఢమైన శీలము కొరకు బలమైన పునాదిని వేసికొనుట, క్రైస్తవులను పరిశుద్ధపరచు అభ్యాసములకు సాదృశ్యము. బాల్యదశలో ఉన్న థెస్సలొనీకయ సంఘము కొరకు అపొస్తలుడైన పౌలు చేసిన ప్రార్థనలో కనుగొనబడిన ఆత్మీయ ప్రేమతో ఈ వరుస పాఠములలోని ఈ పాఠమును ముగించుదము.

> *మరియు మన ప్రభువైన యేసు తన పరిశుద్ధులందరితో వచ్చినప్పుడు, మనతండ్రియైన దేవుని యెదుట మీ హృదయములను పరిశుద్ధత విషయమై అనింద్యమైనవిగా ఆయన స్థిరపరచుటకై, మేము మీయెడల ఏలాగు ప్రేమలో అభివృద్ధి పొంది వర్ధిల్లుచున్నామో, అలాగే మీరును ఒకని యెడల ఒకడును మనుష్యులందరియెడలను, ప్రేమలో అభివృద్ధి పొంది వర్ధిల్లునట్లు ప్రభువు దయచేయునుగాక.* 1 థెస్స. 3:12, 13